# వరంగల్ వాయిస్

Evening Daily

www.warangalvoice.net

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 341 శుక్రవారం | 02 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల రూ. 5




## వంగరి కాంతమ్మకు ఘన నివాళి

8లో

వివరాలు 2లో..








# రాష్ట్రంలో.. స్పోర్ట్స్ పాలసీ

- బడ్జెట్‌లో రూ.361 కోట్ల కేటాయింపు
- మండల కేంద్రాల్లో మినీ స్పోర్ట్స్ స్టేడియం
- క్రీడాకారులను ప్రోత్సహించేలా చర్యలు
- రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు
- స్కిల్ వర్సిటీ వద్దే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

రాష్ట్రంలో సమగ్ర స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చేందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. యువత చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ రాణించేలా చర్యలు చేపడుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం ద్వారా క్రీడాకారుల్లో ఆత్మ స్థైర్యం నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో దీనిపై అధ్యయనం చేసిన అధికారులు పూర్తి సమాచారాన్ని సేకరించారు. దేశంలోనే క్రీడలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న హర్యానా, పంజాబ్ రాష్ట్రాల తరహాలోనే తెలంగాణలో కూడా క్రీడాకారులను ప్రోత్సహించేలా స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తున్నారు. ఇందుకుగాను రాష్ట్ర బడ్జెట్‌లో రూ.361 కోట్లు కేటాయించారు. ఇందులో భాగంగా కందుకూరు మండలం బేగరికంచలో స్కిల్ వర్సిటీ సమీపంలోనే అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బీసీసీఐ ఆధ్వర్యంలోనే స్టేడియం నిర్మించేలా భూ కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అదే విధంగా ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఒక మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు కూడా చేయూత అందించవచ్చన్న ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. - వరంగల్ వాయిస్, వరంగల్

## స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా
- హైదరాబాద్ తరలిన పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు

2లో



8లో..



## ఆరోగ్య పద్దులో అంకెల గారడీ

- అరకొర కేటాయింపులపై ఆగ్రహం
- లోక్‌సభలో గళమెత్తిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



8లో

## ఏసీబీ వలలో పర్వతగిరి ఎస్సై

- రూ.70వేలు డిమాండ్
- అదుపులోకి ఎస్సైతో పాటు డ్రైవర్
- ట్రాప్ చేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు

# రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ





**బడ్జెట్‌లో రూ.361 కోట్ల కేటాయింపు**

**మండల కేంద్రాల్లో మినీ స్పోర్ట్స్ స్టేడియం**

**క్రీడాకారులను ప్రోత్సహించేలా చర్యలు**

**రాణించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు**

**స్కిల్ వర్సిటీ వద్దే అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం**

**బీసీసీఐ ఆధ్వర్యంలో నిర్మించేలా చర్యలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** త్వరలోనే రాష్ట్రంలో సమగ్ర స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. యువతను పుస్తకాలకే పరిమితం చేయకుండా క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా కృషి చేస్తామన్నారు. మాదక ద్రవ్యాలకు వారిని దూరం చేసేందుకు ఇది దోహదపడుతుందన్నారు. కందుకూరు మండల పరిధిలోని బేగరికంచలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం నిర్మించనున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. స్పోర్ట్స్ పాలసీకి ప్రతి ఒక్కరూ తమ సలహాలు ఇవ్వాలని సూచించారు. వ్యసనాల నుంచి యువతను బయటకు తీసుకురావాలంటే క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

### క్రీడలకు అధిక ప్రాధాన్యం..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్న ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో గచ్చిబౌలి స్టేడియంలో వివిధ రకాల క్రీడలు నిర్వహించాం. అయితే గత పది సంవత్సరాలుగా వివిధ కారణాల చేత గేమ్స్ నిర్లక్ష్యానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పుల్లెల గోపీచంద్ అకాడమీకి ప్రభుత్వం తరుఫున భూమి కేటాయించడంతో ఎంతో మంది క్రీడాకరులు తయారయ్యారని గుర్తు చేశారు. ప్రైవేట్ అకాడమీలు కాకుండా ప్రభుత్వం తరపున శిక్షణ ఇస్తే అద్భుతంగా రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఈ బడ్జెట్‌లో స్పోర్ట్స్ కోసం రూ.361 కోట్లు కేటాయించామని రేవంత్ రెడ్డి తెలిపారు.

### క్రీడాకారులకు ప్రోత్సాహకాలు..

పిల్లలను పెద్ద పెద్ద చదవులు చదివించాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు వారిని పుస్తకాలకే పరిమితం చేసి క్రీడలకు దూరం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆటల్లో కూడా రాణిస్తే ఉద్యోగాలు వస్తాయి.. ఉపాధి దొరుకుతుంది.. ఆ కుటుంబానికి గౌరవం కూడా లభిస్తుందన్న విషయాన్ని మరిచి పోతున్నారన్నారు. ఈ విషయం ప్రపంచానికి తెలియజేసేందుకే నిఖత్ జరీన్, సిరాజ్‌కు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాం. ఇండ్లు కట్టుకునేందుకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో 600 గజాల చొప్పున స్థలం కేటాయించామని సీఎం పేర్కొన్నారు. చదవు కంటే కూడా క్రీడల్లో రాణిస్తే తప్పకుండా ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు. ఇంటర్ పాసైన సిరాజ్‌కు విద్యార్హతలో మినహాయింపు ఇచ్చి ఉద్యోగం ఇచ్చామన్నారు.

### అందరూ సహకరించాలి..

వచ్చే సమావేశాల్లో క్రీడలకు సంబంధించిన పాలసీ తీసుకొస్తామని.. దీనికి సంబంధించి ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దీనిపై ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో స్టడీ చేసి సమాచారం సేకరించామన్నారు. దేశంలోనే క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇచ్చే హర్యానా, పంజాబ్ రాష్ట్రాలను అనుసరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.



అంతర్జాతీయ స్థాయిలో మన యువత వివిధ క్రీడల్లో పతకాలు సాధించే విధంగా శిక్షణ ఇచ్చేలా స్పోర్ట్స్ పాలసీని రూపొందించనున్నట్లు తెలిపారు.

### మినీ స్పోర్ట్స్ స్టేడియంలు..

గ్రామీణ ప్రాంతాల్లోనూ యువతను ప్రోత్సహించేలా ప్రతి మండల కేంద్రంలో ఒక మినీ స్పోర్ట్స్ స్టేడియంను నిర్మించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐతో మాట్లాడుతున్నాం.. ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయి. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రాంతానికి న్యాక్‌ను షిఫ్ట్ చేస్తాం. బేగరికంచెలో అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం నిర్మించడానికి భూమి కేటాయిస్తామన్నారు. క్రికెట్ స్టేడియం నిర్మాణానికి బీసీసీఐ వారు ముందుకొచ్చారన్నారు. క్రీడలకు కావాల్సిన నిధుల కేటాయింపునకు ప్రత్యేక కార్యాచరణ రూపొందింస్తున్నామన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లాలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన వివిధ అంశాలపైజిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఐదు రోజులపాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో రోజువారీగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమ నిర్వహణ పటిష్టంగా జరుగుటకు మండల స్థాయిలో జిల్లా పరిషత్ సీఈఓ, డీఆర్డీఓ, పట్టణాల్లో మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, యూత్ మరియు వార్డు కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు.

ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్‌వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్టాండ్ లలో పారిశుధ్య పనులతోపాటు, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటిస్తూ మురుగు కాలువలను శుభ్రం చేయించాలన్నారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేసి దోమల వృద్ధిని అరికట్టాలన్నారు. తాగు నీరు, వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా మంచినీటి ట్యాంకుల శుభ్రత, మంచినీటి సరఫరా, నిర్ణీత మోతాదులో క్లోరినేషన్ చేసేలా చూడాలని, 300 చదనపు గజాల ప్లాట్ ఉన్న భవనాలు వర్షపు నీటి నిలువ ఏర్పాట్లను చేయాలన్నారు. వన మహోత్సవం కింద గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలు, పట్టణాల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలన్నారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికీ ఆరు మొక్కల చొప్పున పంపిణీ చేయాలన్నారు. కుక్కల బెడద ఉన్న ప్రాంతాలను గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్క పేరుతో ప్లై కార్డ్ ఏర్పాటు చేసి పేరు వచ్చేలా మొబైల్ సెల్ఫీ తీసి వెబ్ సైట్ meri life.nic.inలో అప్ లోడ్ చేయాలన్నారు. అత్యుత్తమ ఫొటోకు బహుమతులు అందిస్తామన్నారు. జిల్లాలో పచ్చదనం పెంపొందించుటకు ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేస్తూ జిల్లా లక్ష్యాన్ని సాధించుటకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో కౌసల్యాదేవి, జెడ్పీసీఈఓ రామిరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ తరలిన ఉపాధ్యాయులు..

రాష్ట్ర వ్యాప్తంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో శుక్రవారం మధ్యాహ్నం ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సభలో పాల్గొనేందుకు జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులు తరలివెళ్లారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.



# ఘనంగా బొద్దిరెడ్డి జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 60వ జన్మదిన వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. శుక్రవారం హనుమకొండలోని ఇండోర్ స్టేడియంలో షటిల్ క్రీడాకారులు ఆయనను ఘనంగా సన్మానించారు. టీబీఏ కోశాధికారి గడ్డం కేశవమూర్తి ఆయనకు పూలబోకెను అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైవీ రాజేందర్, తమ్మడపల్లి రాజు, దొడ్డ విక్రం రెడ్డి, పావుశెట్టి శ్రీధర్, తౌటం సంతోష్, కోమాకుల మధుకర్, వీసం మహేందర్ రెడ్డి, పూజారి విజయ్ కుమార్, పీచు రాజిరెడ్డి, తోపుచెర్ల వేణు గోపాల్ రావు, అనుకూరి రఘోత్తం రెడ్డి, గుడి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డికి షటిల్ కోచ్ కూరపాటి రమేష్ ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను సన్మానించినందుకు ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. వర్గీకరణ తీర్పు త్వరగా వచ్చేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. తెలంగాణ పోరాటంలో మాదిగ విద్యార్థుల తీరు మరువలేనిదన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టులో న్యాయ నిపుణులతో వాదనలు వినిపించారు. ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఫలించింది. వర్గీకరణపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నామని, ఎస్సీల మూడు దశాబ్దాల నిరీక్షణ ఫలించిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఏబీసీడీ వర్గీకరణ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

# త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ తీర్పు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సుదీర్ఘ కాలంగా మాదిగ, మాదిగ ఉపకులాలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో జరుగుతున్న అన్యాయంపై మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ముప్పై ఏళ్ల అలుపెరుగని మాదిగ దండోరా ఉద్యమాలు, ఎంతో మంది మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ తీర్పు అని మాదిగ సీనియర్ జర్నలిస్టులు అన్నారు. సుప్రింకోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలో ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పు వెలువరించిన సందర్భంగా వరంగల్ మాదిగ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్, ఆరుగురు న్యాయమూర్తులకు, ముప్పై ఏళ్లుగా మాదిగలను సమీకరంచి అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణకు, సహకరించిన కేంద్ర ప్రభుత్వ పెద్దలకు, రాజకీయ పార్టీలకు మాదిగ సీనియర్ జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, ప్రజల మౌలిక వసతులు కల్పించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండటానికి సిద్ధమని మరిపెడ జడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్ అన్నారు. శుక్రవారం జడ్పీ నిధులు రూ.మూడు లక్షలతో తానంచర్ల శివారులోని ప్రముఖ గంగమ్మ దేవాలయం వద్ద భక్తుల సౌకర్యార్థం సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తేజావత్ శారద మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి గంగమ్మ జాతర జరుగుతుందని, ఆ సమయంలో తెలంగాణ నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని అన్నారు. భక్తులకు సౌకర్యార్థం అదే విధంగా ఈ ప్రాంతంలో కుల దైవంగా భావించే ప్రజల కోసం రూ.3లక్షలతో సోలార్ లైట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయటమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు తేజావత్ రవీందర్, దిగజర్ల ముఖేష్, ఆలయ పూజారి లింగన్న, బాలాజీ, తదితరులున్నారు.

# తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి

## సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా బొగ్గు గనులను వేలం వేస్తూ దేశ సహజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించబోతున్నదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ విమర్శించారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం టి.ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును (మంచిర్యాల జిల్లా) కూడా వేలంలో పెట్టిందనీ, సింగరేణి కూడా ప్రైవేటు సంస్థలతో పోటీ పడాలని అంటున్నదనీ, ఈ విధానాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణలో బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలని, సింగరేణి బొగ్గు బ్లాకుల సాధన కోసం సీఐటీయూ ఉద్యమిస్తుందన్నారు. బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్, గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో సింగరేణి సంస్థ సొంత ఖర్చులతో అనేక ప్రాంతాలలో సర్వే చేసి బొగ్గు బ్లాకులను గుర్తించి బొగ్గు ఉత్పత్తి చేస్తున్నది. సహజంగానే శ్రావణపల్లిలో కూడా సింగరేణి సంస్థ బొగ్గు తవ్వకాలు చేపట్టాలి. కానీ, వేలంపాట ద్వారా దక్కించుకోవాలని బీజేపీ ప్రభుత్వం అంటున్నదనీ, గతంలో ఇలాగే నాలుగు బొగ్గు బ్లాకులను బీఆర్ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించిందన్నారు. బొగ్గు బ్లాకులన్నీ ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన తర్వాత రానున్న కాలంలో సింగరేణి బలహీనపడి మూతపడే పరిస్థితి వస్తుందన్నారు. సింగరేణి ప్రాంత ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుందని, ఈ ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు అడ్డుకోవాలనీ ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి గనులు తెలంగాణకు కొంగు బంగారం, కార్మికుల కష్టంతో సిరులు కురిపిస్తున్నారు. కార్మికులు నిత్యం గనుల్లో బలిదానాలు చేస్తున్నారు. 75వేల మంది పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు, ఉద్యోగుల నిరంతర శ్రమ, అధికారుల కృషితో సింగరేణికి లభాలు వస్తున్న దాన్ని ప్రైవేటీకరణ చేయడం ప్రజా సంపదను ద్యూటీ చేయడమే కావున రాబోయే కాలంలో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా సీఐటీయూ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తుందని భాస్కర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆఫీస్ బేరర్స్ గాదె ప్రభాకర్ రెడ్డి, బొట్ల చక్రపాణి, పుల్ల అశోక్, కె ఐలయ్య, బొల్లారం సంపత్, ఎస్.మొగిలిలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని మడిపల్లి శివారులోని సోమవరపు కుంట తండాలో శుక్రవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు విద్యాసాగర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు రైతు రుణమాఫీ పొందిన రైతులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మెరుగు మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తదనంతరం వారు సంయుక్తంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ రెండు లక్షల రైతు రుణమాఫీని చేయడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసుతుంది. రైతు సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డిల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యానాయక్, బానోతు వీరన్న, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు సరిత, మంగమ్మ, స్థానిక తండా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతో టీడీపీ స్వీట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని 18వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు పరిగెల సుధాకర్, దేవేందర్ రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి మాట్లాడుతూ 1996లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ గురించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఇందిర పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేసి, తద్వారా అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందించుకొని పార్లమెంటుకు పంపారు. అప్పటి నుంచి గత 30 సంవత్సరాలుగా ఈ వర్గీకరణ విషయంలో మందకృష్ణ మాదిగ మడమ తిప్పని వీరుడిలా పోరాడి సాధించుకున్నాడు. ఎంతోమంది దళిత నాయకులు ఈ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయారని, వారందరికీ కూడా ఈ సందర్భంగా ఘన నివాళి అర్పించారు. అంతేకాకుండా భారత దేశ అత్యున్నత న్యాయస్థానం ఏడుగురితో కూడిన ధర్మాసనానికి తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వీట్ల పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్, తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు బరిగెల సుధాకర్, దేవేందర్, రాజు, శిరబోయిన రాజు, బజ్జూరి వీరేశం, పోలేపాక సాయి, కాండ్రాతి రాజు పాల్గొన్నారు.

# పిల్లలతో పని చేయిస్తే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి ఏటా రెండు సార్లు జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జులై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలను నిర్వహించి అనేక మంది బాలకార్మికులకు విముక్తి కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. ఇందులో భాగంగానే ఈ సంవత్సరం అపరేషన్ ముస్కాన్ -X అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వంలో 20 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించారు. ఇందులో ఇద్దరు అమ్మాయిలు ఉండగా 18 మంది బాలురు ఉన్నారు. వారిని సీడబ్ల్యూసీ, డీసీపీఓ వారికి అప్పగించడం జరిగిందని, తదుపరి పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులపై మొత్తం ఐదు మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటిని, కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లల్ని బాల కార్మికులుగా పరిగణిస్తారని, పిల్లలు ఎవరైనా బాల కార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లేనని, పరిశ్రమలు, వ్యవసాయం, ఇటుక బట్టీలు,నిర్మాణ రంగం, కర్మాగారాలలో, హెూటల్స్‌లో, రైల్వే, బస్సు స్టేషన్‌లు, భిక్షాటన, సేవలు సహా అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి సరైన విద్య లేకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, పోటీతత్వంతో నిండిన సమాజంలో అన్నిరకాలుగా వెనుక బడిపోతున్నారన్నారు. పెద్ద వారయ్యాక సరైన ఉపాధి దొరకని కారణంగా పలువురు నేరాలకు పాల్పడుతున్నారని, ఉపాధి మార్గాలు వెతుక్కునేందుకు సరైన మార్గదర్శనం, ఆర్థిక తోడ్పాటు లేకపోవడం, నైపుణ్యలేమి వంటి కారణాల వల్లే ఇలా మారుతున్నారని, నేటి బాలలే రేపటి పౌరులని..! చిన్నారులే దేశ ప్రగతికి సోపానాలని..! కానీ అభివృద్ధిలో పరుగులు పెడుతున్న నేటి హైటెక్ యుగంలోనూ ఇంకా వెట్టిచాకిరి వ్యవస్థ చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తోందిని..! బాలకార్మిక వ్యవస్థ.. చిట్టి చేతులను చిత్ర హింసలు పెడుతోందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే డయల్ 100కి గాని, 1098 చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.



# ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు ఇంకా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు పూర్తయిందని, ఇచ్చిన హామీల అమలుకు పూనుకోవడంలో పూర్తిగా విఫలమైందని సీపీఐఎంఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సీపీఐఎంఎల్ మాస్ లైన్ వరంగల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఖిలా వరంగల్ తాహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తాహసీల్దార్ బండి నాగేశ్వర్ రావుకు అందించారు. అనంతరం చిర్ర సూరి మాట్లాడుతూ రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు ,ఇండ్లు, ఇళ్ల స్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు పదేళ్ల నుంచి ఎదురుచూస్తున్నారని అన్నారు. తాము వృద్ధులు అవుతున్న తమ పిల్లలు పెరిగి పెద్దవాళ్లు అయి, పెళ్లయి వేరుపడి, ఇరుకు గదుల్లో దీనంగా బతుకుతున్నపేదజీవులు వీటికోసం ఎదురు చూస్తున్నారన్నారు. కేసీఆర్ ఊరించి, ఉబ్బించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఏ ఒక్కరికి రాలేదని, కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ లేక సంవత్సరాల కాలమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, అధికారం వచ్చిన తర్వాత పథకాల అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నదని, తక్షణమే కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతాంగ రుణాలను మొత్తం రద్దుచేసి, కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం జులై, ఆగస్టు నెలలో అమలు చేయాలని, రైతు భరోసా పది ఎకరాల వరకు అందించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోడు భూమి సాగుదారులందరికీ పట్టాలు ఇచ్చి సాగు హక్కుల్ని కల్పించాలని, ఆరోగ్యశ్రీ బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని, విద్యార్థులు ఉపకార వేతనాలు చెల్లించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయలు జీవన భృతిని వెంటనే అమలు చేయాలని, గృహ నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు మైదం పాణి, సాబిరీకానీ మోహన్, ఐఎఫ్ టీయూ జిల్లా నాయకులు బొల్లం రమేష్, సింగం కిషోర్, మోహన్ మురళి, నరేష్, బోళ్ల నాగరాజు, రామస్వామి పాల్గొన్నారు.

# అవిశ్వాస తీర్మానం ఉపసంహరణ




**వరంగల్ వాయిస్, మరిపెడ :** మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ పై తలపెట్టిన అవిశ్వాసం నోటీసు కథలో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. చివరికి అవిశ్వాస తీర్మానం పెట్టకూడదని మెజారిటీ కౌన్సిలర్లు నిర్ణయం తీసుకున్నారు. మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవిపై 10 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం కోసం మహబూబాబాద్ కలెక్టర్ కు ఇటీవల నోటీసులు ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు లు, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డిలు రంగంలోకి దిగి మున్సిపల్ కౌన్సిలర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లలో 15 మంది ఉండగా ఒకరు కాంగ్రెస్ లో అసెంబ్లీ ఎన్నికల ముందు చేరారు. ఇటీవల 4వ వార్డు కౌన్సిలర్ స్రవంతి అనారోగ్యంతో మృతి చెందారు. 9వ వార్డు కౌన్సిలర్ ప్రగతి,13 వార్డు మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి లు దూరంగా ఉన్నట్లు తెలిసింది. 12 మంది కౌన్సిలర్లు కలెక్టర్ కు అవిశ్వాసంపై ఇచ్చిన నోటీస్ ను రద్దు చేయాలని వారు ఉపసంహరణ చేసుకున్నట్లు కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

# ఎస్సీ వర్గీకరణపై సుదీర్ఘ పోరాటం ఫలించింది

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ వర్గీకరణ పై దేశంలోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రకటించిన తీర్పు హర్షనీయమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. మూడు దశాబ్దాలుగా మాదిగలు ఎస్సీ వర్గీకరణ కోసం, మేమెంత మందిమో మాకు అంత వాటా నినాదంతో మంద కృష్ణ మాదిగ నేతృత్వాన అనేక ఆటుపోటులను నిర్బంధాలను కష్ట నష్టాలను ఎదుర్కొని, అనేక రాజకీయ పార్టీల, ప్రజా, సామాజిక సంఘాల మద్దతుతో చేసిన అలుపెరుగని పోరాటాల త్యాగాల ఫలితంగా సుప్రీం తీర్పుతో విజయం సాధించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు పరచాలన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాడే వారికి ఇది స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల ప్రైవేటీకరణ విధానాలతో రిజర్వేషన్ల ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించినప్పుడే తగిన న్యాయం జరుగుతుందన్నారు. అందుకోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ బలహీన వర్గాల వారంతా ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం, రాజ్యాధికారంలో న్యాయమైన వాటా కోసం సమైక్యంగా పోరాటాలు సాగించేందుకు సిద్ధం కావాలని వెంకట్రాములు పిలుపు నిచ్చారు.

# క్షణికావేశంలో నిర్ణయాలు వద్దు

## సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎక్కడ తమ పసిపాపల పాదాలు కందుతాయోనని గుండెల మీద పెట్టుకుని కంటికి రెప్పలా కాపాడుకుంటూ పెద్దవారై జీవితంలో స్థిరపడి ఆనందకరమైన జీవితాన్ని గడపాలని తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ వారి బంగారు భవిష్యత్తు గురించి కలలుగనే తల్లిదండ్రులకు క్షణికావేశంలో ఏ మాత్రం ఆలోచించకుండా విలువైన తమ ప్రాణాలను బలవంతంగా యువత బలి చేసుకుంటున్నారని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో జరుగుతున్న అనేకమంది యువతీ, యువకులు క్షణికావేశంలో చిన్న చిన్న కారణాలతో ఏమాత్రం ఆలోచించకుండా ఆత్మహత్యలు చేసుకోవడం శోచనీయమన్నారు. నిన్న నగరంలో జరిగిన ఇంటర్ విద్యార్థిని భవాని అనుమానాస్పద మరణం తనను తీవ్రంగా కలచి వేసిందని తెలిపారు. ఆ చిన్నారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై దృష్టి పెట్టి వారి మానసిక పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ వారి ప్రవర్తనను ఒక కంట కనిపెట్టాలని సూచించారు. ఈ మధ్య నగరంలో మాదకద్రవ్యాల వినియోగం కూడా చెడు స్నేహాల వల్ల విద్యార్థులకు అలవాటు అవుతుందని, పోలీసు శాఖ వీటి నివారణకు కఠినమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఆత్మహత్యల సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత పాఠశాలల, కళాశాలల యజమాన్యాలతో పాటు తల్లిదండ్రులపై ఉందని ఆయన పేర్కొన్నారు.

# పంచాయతీలను అభివృద్ధి చేస్తే అరెస్టులా



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల సర్పంచులు అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తే ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే రేవంత్ సర్కార్ అక్రమంగా అరెస్టు చేయడం తగదని నడికూడ మండల సర్పంచులు తెలిపారు. శుక్రవారం పెండింగ్ బిల్లుల కోసం సచివాలయం ముందు గాంధేయ మార్గంలో నిరసన తెలపడానికి నడికూడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల సర్పంచులు సచివాలయానికి తరలి వెళ్లి నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసనలలో పాల్గొనడానికి వచ్చిన మమల్ని ప్రభుత్వం ఒక ఉగ్రవాదుల్లాగా చూడడం, అరెస్టు చేసి జైల్లో పెట్టడం సరికాదన్నారు. గత ఐదు సంవత్సరాలు గ్రామాల అభివృద్ధి కోసం అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం నిధులు ఇచ్చుకుంటూ గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ, ట్రాక్టర్ కొనుగోలు, డంపింగ్ యార్డ్, శ్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ, మహిళా భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. గత ఎనిమిది నెలలుగా పెండింగ్ బిల్లులు మంజూరు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, చిన్న గ్రామపంచాయతీలో రూ.15 లక్షలు, పెద్ద గ్రామపంచాయతీలో రూ.30 లక్షల వరకు పెండింగ్ బకాయిలు ఉన్నాయని, వెంటనే నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఊర రవీందర్రావు ,పాలకుర్తి సదానందం, రావుల రాజిరెడ్డి, బొట్ల సంధ్య రవి తదితరులు నిరసన దీక్షలో పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రతి ఇంటిలో చెట్ల మొక్కలు నాటి సంరక్షించినట్లయితే పర్యావరణ పరిరక్షణతో పాటు అనేక లాభాలు చేకూరుతాయని 40వ డివిజన్ కార్పొరేటర్ మరు పల్ల రవి అన్నారు. శుక్రవారం మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వచ్చిన పండ్లు పూల మొక్కలను ప్రజలకు ఇచ్చి మాట్లాడారు. చెట్లు ఉన్నచోట్ల వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని, మన ఇంటి పరిసరాలలో విరివిగా పండ్ల పూలు మొక్కలను నాటి సంరక్షించినచో మన ఇంటి అవసరాలతో పాటు విక్రయించుకోవచ్చని, దానివల్ల మనకు ఆర్థిక వనరులు సమకూరుతాయన్నారు. నేటి రోజులలో అడవులు అంతరించిపోవడం వలననే మనకు వర్షాలు తగ్గి అడవులలో ఉండవలసిన కోతులు ఇతర జీవరాశులు గ్రామాల్లోకి పట్టణాల్లోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, మరుపల్ల గౌతమ్, ఉల్లి కవిత, ముత్తినేని రజిత, అన్నదమయంతి, సబియా బేగం, ఎలేంద్ర, భద్రమ్మ, కవిత, సామ్రాజ్యం, గబ్బెట సౌందర్య, గౌడ రామ్, రాజు సురేష్, జవాన్ ప్రశాంత్ ఉన్నారు.

# బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ఆత్మకూర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా జిల్లా నాయకులు శ్రీకాంత్ రెడ్డి పేరును ప్రకటించారు. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రెండవసారి నా మీద నమ్మకం ఉండిబాధ్యతలు అప్పజెప్పిన జిల్లా అధ్యక్షురాలు రావు పద్మక్కకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుజురాబాద్ ప్రభారి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డికి, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావుకు, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షుడు బలవంతుల రాజు, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మండలంలోని శక్తి కేంద్రం ఇంచార్జిలకు, బూత్ అధ్యక్షులకు, వివిధ మోర్చాల మండల అధ్యక్షులకు, తన తోటి కార్యకర్తలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సదర్భంగా శ్రీకాంత్ రెడ్డి మండలంలో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలో శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్ లోని మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీస్ మహబూబాబాద్ జిల్లా నాయకులు బచ్చలి వెంకన్న మాదిగ, ఎమ్మార్పీస్ మండల ఇంచార్జి మంద యాకమల్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం వల్లే ఈ ఘనత సాధ్యమైందన్నారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయినా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలు చేయవచ్చనే తీర్పు హర్షించదగ్గ విషయమన్నారు. ఈ విజయం మందకృష్ణ మాదిగకు, ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాదిగ బిడ్డలకు అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో బహుజనుల నాయకులు బందు వెంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు బంధు కొమరయ్య, చిలిమిల్ల ప్రభాకర్ మాదిగ, ధర్మారపు, మల్లయ్య మాదిగ, ధర్మారపు శ్రీనివాస్ మాదిగ, వడ్లకొండ యాకయ్య మాది,గ లంబాడి హక్కుల నాయకులు బట్టు నాయక్ పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, ములుగు :** తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ప్రజా ప్రభుత్వ రథసారథి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గత పాలకులు ప్రకటనలకే పరిమితమై కళాకారులకు ఇవ్వవలసిన పీఆర్సీ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని, ప్రజా ప్రభుత్వంలో నేడు ముఖ్యమంత్రి కళాకారులకు 30 శాతం పీఆర్సీని ఇచ్చి కళాకారుల జీవితాలలో వెలుగులు నింపారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాకారులందరూ మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదం ప్రవీణ్, ములుగు మండల యూత్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు పాల్గొన్నారు.

## ధన్వాడలో తల్లి పాల వారోత్సవాలు



**వరంగల్ వాయిస్, కాటారం:** మండలంలోని ధన్వాడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఘనంగా తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు, గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించాలని సూచించారు. తల్లిపాలతో శిశువుకు మంచి పౌష్టికాహారం అంది ఆరోగ్యంగా, బలంగా ఎదుగుతారని వివరించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కారెంగుళ శ్రీలత, తిత్తుల రజిత, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సంబరాలు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ నాయకత్వంలో చేపట్టిన సుదీర్ఘ పోరాటం ఫలించిందని ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో డోర్నకల్ మండలంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ జరిగిందని, ఇందుకు సహకరించిన దేశ అత్యున్నత న్యాయ స్థానానికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వెంకటేశ్వర్లు, ఇల్లటూరి వీరస్వామి, మల్లయ్య, శరత్, గాజుల వేణు, ఆర్వీ, రామారావు, ఏపూరి రమణ, కృష్ణ, విలియమ్, మురళి, గోపి, మధు, పాల్జాన్, జయేంద్ర పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షనీయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం తీర్పు స్వాగతిస్తున్నామని, పేద వర్గాలకు సంపదలో వాటా దక్కేందుకు కులగణన కూడా తప్పదని నడికూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనిగరపు సాంబయ్య తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరు ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి అనంతరం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల జడ్పీటీసీ కోడెపాక సుమలత కర్ణాకర్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, నడికూడ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, సీనియర్ నాయకులు వీరేశలింగం, బొట్ల ప్రేమ్ సాగర్, సహాయ కార్యదర్శి బొల్లారం అనిల్ కుమార్, దుప్పటి ఐలయ్య, నడికూడ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దుప్పటి శ్రీకాంత్, నేరెళ్ల అరుణ్, దుప్పటి విజేందర్, పోశయ్య, మహిపాల్, రవీందర్, లింగయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి

## కలెక్టరేట్ ఎదుట సీపీఐ మహాధర్నా




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాగితాలకే అభివృద్ధి పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా అభివృద్ధి చేయండని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు. నేడు భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధికై స్థానిక ఓసీ క్లబ్ దగ్గర నుంచి వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికై ప్రస్తుత ప్రభుత్వం కృషి చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో చేసిందేమి లేదని కాగితాలకే అభివృద్ధి పరిమితం అయిపోయిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఈ జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు చేసింది శూన్యమన్నారు. అందుకే ఈ జిల్లాలో ఒక్క ఎమ్మెల్యేను కూడా గెలవకుండా సీపీఐ పోరు సలిపిందన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఈ జిల్లా మంత్రి ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర అభివృద్ధికై కృషి సల్పాలన్నారు. మానుకోట జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే బయ్యారంలో వెంటనే ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని మానుకోట డోర్నకల్ మరిపెడ మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 200 కోట్లు విడుదల చేయాలన్నారు. తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రాన్ని అభివృద్ధి చేయాలన్నారు. రాంపురం పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. కురవి, అనంతరం ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు. కురవిలో హరిత హోటల్ నిర్మించాలన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అభివృద్ధికి ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లా అధికారులు కృషి చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో పవన్ కు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి.అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి , కట్లోజు పాండు రంగా చారి, నెల్లూరి నాగేశ్వరరావు, పోగుల శ్రీనివాస్, తండ సందీప్, చొప్పరి శేఖర్, జంపాల వెంకన్న, బైసా స్వామి, బాలకృష్ణ, తురక రమేష్, బందు మహేందర్ పాల్గొన్నారు.

# సామల సురేందర్ ప్రథమ వర్ధంతి

## మిత్ర బృందం ఆధ్వర్యంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ కు చెందిన సామల సురేందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్నేహితులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సామల సురేందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా హసన్ పర్తి సెంటర్‌లో సురేందర్ స్నేహితులు శుక్రవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించగా మాజీ శాసనసభ్యుడు మార్తినేని ధర్మారావు, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, మిత్ర బృందం పాల్గొని క్రీ శే.సురేందర్ చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలపి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కీర్తిశేషులు సామల సురేందర్ చిన్ననాటి అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అతని జ్ఞాపకాలను, అతను చేసిన సేవలను స్మరిస్తూ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కీ.శే సురేందర్ కుటుంబ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ సుభాష్ గౌడ్, మేకల హరిశంకర్, దాసరి రాజు, 66వ డివిజన్ అధ్యక్షుడు మారం తిరుపతి, ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, దాది మధుసూదన్, చెకిలం రాజేశ్వరరావు, విద్యాసాగర్, శాంతారాం కర్ణ, వలస జ్ఞానేశ్వర్, చెన్నూరు కిరణ్, ఆలేటి సత్య ప్రకాష్, శ్రీను, బండారి శేఖర్, చెన్నూరి రవి, కుంబర్కర్ సాయి, రాజేందర్, శీలం భిక్షపతి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## 6న గద్దర్ యాది సభను విజయవంతం చేయండి



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజల సమక్షంలో సామాజిక జనం పాట, కవి గాయకుడు, ప్రజా కళాకారుడు బొడ్డు కుమారస్వామి(బీకే) అధ్యక్షతన అమరులు ప్రజా యుద్ధనౌక గద్దర్, ఉర్దూ హిందీ పత్రిక ఎడిటర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ ప్రథమ వర్ధంతి, చుండూరు దళిత మృతవీరుల 33వ వర్ధంతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 6న వరంగల్ క్రిస్టియన్ కాలనీ తెలంగాణ జంక్షన్ వద్ద జరగబోయే యాది సభను విజయవంత చేయాలని విస్తృత ప్రచారంలో భాగంగా కరపత్రం ఆవిష్కరణ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు కామ్రేడ్ బండి కోటేశ్వరరావు హాజరై గద్దర్ నమ్ముకున్న ప్రజల పాట ప్రజల పోరాటం వాటి ఆవశ్యకతను కూలంకుషంగా వివరించారు. మరో అతిథి కేడర్ ప్రసాద్ మాట్లాడుతూ విప్లవోద్యంతో పాటు పూలే అంబేద్కర్ ఇజాన్ని ఆకలింపు చేసుకున్న గద్దర్ కులవర్గ దృక్పథం నేటి సామాజిక పోరాటాలకు మార్గదర్శకమని కొనియాడారు. మరొక్క అతిథి సామాజిక ప్రజా కవుల కళాకారుల స్మారక రాష్ట్ర కన్వీనర్ గడ్డం శరత్ మాట్లాడుతూ గద్దర్ ఆశయాలని ప్రజల్లోకి తీసుకపోవడమే మన వంతు కర్తవ్యమన్నారు. నల్లిగంటి పాల్ పలుకులతో ప్రారంభమైన కార్యక్రమంలో అడ్వకేట్ తీగల జీవన్, బెల్లంకొండ రమేష్, గద్దల సంజీవ, క్రీడల ప్రసాద్, బండి కోటేశ్వరరావు, ప్రముఖ కళాకారుడు గడ్డం సుధాకర్, ఎండీ అక్బర్, ఆకులపెల్లి తాంద్ర ఆనందం, మైదం మల్లయ్య, బోట్ కాల రమేష్, గద్దెల కృష్ణ, ఏడిగా అఖిల్, సాల్మన్, గద్దల ఆనందం, మిల్ కాలనీ జాకోబ్, కందిక సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ, బీఆర్ఎస్వీ, ఎమ్మార్పీఎస్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీల కుల విభజనకు అనుకూల ప్రకటన చేసిన సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీ ఫొటోకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మైలారం గ్రామం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ జెండా భుజాన మోస్తూ ఎస్సీల వర్గీకరణకు నిరంతర పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితం ఈ తీర్పు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మైలారం గ్రామం మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు అరికెళ్ల దేవయ్య, మస్క సదయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అరికెళ్ల విజయ్, నాయకులు పసుల ప్రవీణ్, కుతాటి రమేష్, నమిత, బాజీ, అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరపల్లి క్రాంతి, కట్టయ్య, మారేపల్లి సుధాకర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు :** ఈ నెల 5 నుంచి 9 వరకు కొనసాగనున్న 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నిర్వహణలో నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలసి అన్ని మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛదనం - పచ్చదనంపై సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో ఐదు రోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి, ఆశా కార్యకర్త, వీఓలతో కమిటీని ఏర్పాటు చేసుకుని నిర్దేశిత కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలోని ఆసక్తి గల యువతను, పాఠశాలల హెచ్ఎంలు, మెడికల్ ఆఫీసర్లను కూడా కమిటీలో ప్రాతినిధ్యం కల్పించవచ్చని సూచించారు. తక్షణమే కమిటీలను ఏర్పాటు చేసుకుని, మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నందున అధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని, ఎవరూ సెలవులు పెట్టకూడదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తనతో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులు ఆకస్మికంగా సందర్శించిన సమయాలలో ఎక్కడైనా నిర్వహణపరంగా లోపాలు ఉంటే, సంబంధిత అధికారులు, సిబ్బందిని బాధ్యులుగా పరిగణించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన నివేదికలను రోజువారీగా సమర్పించాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు వ్యాసరచన వంటి పోటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులను సందర్శించి పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే, వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం నిర్వహణలో ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు క్రియాశీలకపాత్ర పోషించాలని, మండల ప్రత్యేక అధికారులు నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను, స్థానిక నాయకులను, యువజన సంఘాలను భాగస్వాములు చేస్తూ పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ వర్గాల వారందరు స్వచ్ఛదనం - పచ్చదనంలో పాలుపంచుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా కృషి చేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీసీఎస్ ఓ రాంపతి, డీసీఓ సర్దార్ సింగ్, డీడబ్ల్యూఓ స్వర్ణ లత లెనినా, డీఎంహెచ్ఓ అప్పయ్య, జడ్పీ సీఈఓ, డీపీఓ, ఏపీడీ, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి రాజుకు వీడ్కోలు సన్మానం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** నేరేడుపల్లిలో మాజీ సర్పంచ్ ఆకుతోట రాజేష్, కాంగ్రెస్ పార్టీ శాయంపేట మండల మాజీ అధ్యక్షులు ఆకుతోట సమ్మిరెడ్డి, వార్డు మెంబర్ పోరండ్ల చరణ్ గార్ల ఆధ్వర్యంలో నేరేడుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న రాయికంటి రాజు బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11ఏళ్లుగా రాయికంటి రాజు గ్రామానికి చేసిన సేవలను, వారి హయాంలో ఉత్తమ గ్రామ సర్పంచ్, ఉత్తమ గ్రామ పంచాయతీ, ఉత్తమ కార్యదర్శి, ఇంకా మరెన్నో విశిష్టమైన అవార్డులను తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. వారి సేవలు మరవలేనివని గ్రామ ప్రజలందరూ గుర్తు చేసుకుంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాయపురపు రాధిక, మాజీ డైరెక్టర్ బొమ్మెన రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు పల్లె మొగిలి, రేవూరి వెంకట్రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పల్లె లక్ష్మయ్య, మాజీ వార్డు మెంబర్లు గాజర్ల రమాదేవి, వడ్డేపల్లి రాజేందర్, నోముల వనమ్మ రవి, ఏకెల్లి రాజయ్య, గాజర్ల శ్రీనివాస్, పల్లె కుమారస్వామి, మాజీ విద్యా కమిటీ చైర్మన్లు బలవంతుల మల్లికార్జున్, పరికరాల తిరుపతి, గ్రామ పెద్దలు గొంది మాధవరెడ్డి, గొంది విజేందర్ రెడ్డి, శేషాల శ్రీనివాస్, పల్లె లింగయ్య, ఆకుతోట కుమారస్వామి, కుక్కల రాజు, చింతిరెడ్డి మల్లారెడ్డి, గాజర్ల సారంగపాణి, కుక్కల రాజు, పల్లె కిషోర్, గడ్డిరాజు, కడెం రాజయ్య, కడివెండి నిరంజన్, రాధారపు కుమారస్వామి, దొడ్డిపాక రాంబాబు, దొడ్డిపాక సూరయ్య, దొడ్డిపాక రవి, కళ్లెపు సాంబయ్య, ఏకెల్లి మల్లయ్య, యూత్ సభ్యులు చందా ప్రశాంత్, చెలుమల్ల హరీష్ రెడ్డి, రాధారపు రామకృష్ణ, ఏకెల్లి సందీప్, మాస్కుల లక్ష్మణ్, అల్లం విజయ్ కుమార్, ముంజాల ప్రదీప్, మహమ్మద్ హారిఫ్, గాజర్ల సందీప్, జన్ను వినోద్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనాన్ని జయప్రదం చేయాలి

## కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ఆగస్టు 5నుంచి 9వరకు జరుగుతుందని, అందులో ప్రజలందరూ పాల్గొనాలని, డివిజన్ లోని వార్డు కమిటీలు, ఆశాలు, ఆర్పీలు, శానిటేషన్ సిబ్బంది, ముఖ్య నాయకులతో జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ వర్షాకాలం కావడం వలన ప్రజలు విష జ్వరాలు రాకుండా, నిత్యం పరిశుభ్రత పాటించేలా ఈ 5రోజులు నిర్వహించే కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలన్నారు. అలాగే, తడి పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలి, ప్రజలందరూ అవగాహనతో ఉండి అనారోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నిరంజన్, మోనిక, చందర్, రాంబాబు, బోలుగొడ్డు శ్రీనివాస్, రాజమల్లు, షబ్బీర్, కుమార్, కర్ణాకర్, హరినాథ్ లతో పాటు ఆశాలు, ఆర్పీలు పాల్గొన్నారు.

# సీఎం మీటింగ్‌కు తరలిన ఉపాధ్యాయులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా నుంచి 457మంది ఉపాధ్యాయులు పది బస్సులలో ఉదయం ఎనిమిది గంటలకు వెళ్లారు. దీంట్లో ప్రభుత్వ, స్థానిక సంస్థల నుంచి ఉపాధ్యాయులు, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ యాజమాన్యాలకు చెందిన పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొనే ఉపాధ్యాయులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం డిన్నర్ ప్రభుత్వం ద్వారానే కల్పించబడినవి. ఉదయం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉపాధ్యాయులు వెళ్లే బస్సును అడిషనల్ జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహ్మద్ అబ్దుల్ హై, డీఆర్డీఏ అడిషనల్ పీడీ శ్రీనివాసరావు, జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారులు బి.రాధ, జెండారి క్విటీ కోఆర్డినేటర్ సునీత, కార్యాలయ సూపరిండెంట్లు శారద, శైలజ, డీఈవో సీసీ కుమారస్వామి, పలువురు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే బాధితుల ముందస్తు అరెస్ట్



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** తరతరాలుగా వ్యవసాయమే వృత్తిగా జీవనం కొనసాగిస్తున్న రైతుల భూములను గ్రీన్ ఫీల్డ్ హైవే పేరున కేంద్ర ప్రభుత్వం సర్వే చేసి గుంజుకుంటున్నదని తమకు న్యాయం చేయాలని శుక్రవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన భూములు కోల్పోతున్న రైతులు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్తుండగా ముందస్తుగా పర్వతగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలంలోని ఏనుగల్లు తూర్పు తండా గ్రామాల మీదుగా గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం చేపట్టడం వల్ల భూములు కోల్పోతున్నామని వారు తెలిపారు. దీనిపై తాము రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి మాకు న్యాయం చేయాలని చెప్పుకోవడానికి వెళుతుంటే మమ్మల్ని అదుపులోకి తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. భూములు కోల్పోతున్న తమకు ఎకరానికి ఐదు కోట్లు అవార్డు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారి డిమాండ్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఏనుగులు గ్రామానికి చెందిన నల్లపు దేవేందర్, దమ్మిశెట్టి నర్సింగం, బోయినపల్లి యుగంధర్ రావు, కానుగంటి కుమారస్వామి, బుక్క దేవేందర్, గణేష్ గౌడ్ ఉన్నారు.

# జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయండి

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విద్యాసాగర్



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** బీసీ సంక్షేమ సంఘం హసన్ పర్తి ఆధ్వర్యంలో ఆగస్టు 7న పంజాబ్ లోని అమృతసర్ లో జరిగే జాతీయ ఓబీసీ 9వ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమాండ్ల విద్యాసాగర్ శుక్రవారం హసన్ పర్తి అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం ఉన్న బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 10 వేల మంది ముఖ్య డెలిగేట్స్ తో పంజాబ్ అమృత్ సర్ లో జాతీయ ఓబీసీ 9వ మహాసభ ఏర్పాటు చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టి బీసీల లెక్క తెల్చాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, చట్ట సభలో బీసీ రిజర్వేషన్ ఇవ్వాలని ప్రధాన డిమాండ్ తో ఈ మహాసభను ఏర్పాటు చేశారని అన్నారు. కాబట్టి, ఈ మహాసభకు బీసీలు పెద్ద ఎత్తులో తరలి వచ్చి బీసీల సత్తా చాటలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి సుభాష్ గౌడ్, యాదవ సంఘం నాయకులు మారం కొమురయ్య, గౌడ సంఘం నాయకులు ఆరెల్లి చేరాలు, పద్మశాలి సేవా సంఘం నాయకులు ఎలిగేటి వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సాంబయ్య, రమేష్, శాలివాహన సంఘం నాయకులు నేదునూరి కుమారస్వామి, పెరిక క్షత్రియ సంఘం నాయకులు బరపటి చంద్రయ్య, ఆరెకటిక సంఘం నాయకులు కుమార్ కార్ అశోక్, మున్నూరు కాపు సంఘం నాయకులు కుమారస్వామి, పెంబర్తి గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి రమేష్, పాల్గొన్నారు.

# ఆకవరం శ్రీనివాస్‌ను కలిసిన ఎంపీడీఓలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా ట్రెజరీ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్‌గా ఆకవరం శ్రీనివాస్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారంహనుమకొండ జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది ఆంజనేయులు ఎంపీడీఓ పరకాల, యం.శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీఓ ఆత్మకూరు, కే.అనిల్ కుమార్ ఎంపీడీఓ ధర్మసాగర్, జి బాబు ఎంపీడీఓ కమలాపూర్, ఫణిచంద్ర ఎంపీడీఓ శాయంపేట, యన్ విజయకుమార్ ఎంపీడీఓ ఎల్కతుర్తి, పులి వెంకటేశ్వర్లు ఎంపీడీఓ ఐనవోలు పాల్గొన్నారు.

# ఎంత కష్టమైన పాత్రైనా చేస్తాను, కానీ.. అందుకు మాత్రం అంగీకరించను

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ శుక్రవారం ఉలర్ఝ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్, కథల ఎంపికపై ఆసక్తికర వ్యాఖ్యాలు చేశారు. 'కెరీర్‌ను మార్చే అవకాశమైనా.. జుట్టు లేకుండా కనిపించే పాత్రను అంగీకరించను అన్నారు. 'ఎలాంటి పాత్రలో నటించకూడదని నిర్ణయించుకున్నారు?' అని యాంకర్ అడగ్గా జాన్వీ స్పందించారు. హెయిర్ లేకుండా నటించాల్సి వస్తే నేనెప్పుడూ సున్నితంగా తిరస్కరిస్తా. ఎంత కష్టమైన పాత్రైనా చేస్తాను కానీ జుట్టు లేకుండా కనిపించేందుకు ఇష్టపడను. 'ఉలర్ఝ్'లోని పాత్ర కోసం దర్శకుడు నా హెయిర్‌ను కొంత కట్ చేయాలని సూచించారు. అందుకు నేను ఆయనతో గొడవపడ్డా నా తొలి సినిమా 'ధడక్' కోసం జుట్టు కత్తిరించుకున్నా. 'ఎందుకిలా చేశావ్?' అంటూ మా అమ్మ అరిచింది. ఏ రోల్ కోసమైనా హెయిర్ కట్ చేసుకోవద్దని చెప్పింది. నా జుట్టంటే ఆమెకు అంత ఇష్టం. మూడ్రోజులకోసారి ఆయిల్ రాసి మసాజ్ చేస్తది. అమ్మ కారణంగానే హెయిర్ కట్ చేసుకోను' అని అంది జాన్వీకపూర్. గుల్షన్ , జాన్వీకపూర్, రోషన్ మాథ్యు కలిసి నటించిన చిత్రమిది. దేశభక్తి కథాంశంతో ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ నేపథ్యంలో సాగే థ్రిల్లర్‌గా రూపొందింది. జాతీయ అవార్డు గ్రహీత సుధాన్ను సరియా దర్శకత్వం వహించారు. ప్రస్తుతం ఆమె తెలుగులో దేవర చిత్రంలో నటిస్తోంది. రెండు పార్టులుగా ఈ చిత్రం తెరకెక్కనుంది. తదుపరి రామ్‌చరణ్, సానా బుచ్చిబాబు కాంబోలో తెరకెక్కే చిత్రంలో ఆమె అవకాశం అందుకుంది.





## దర్శకధీరుడు రాజమౌళిపై డాక్యుమెంటరీ

దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళిపై ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ రూపొందించిన డాక్యుమెంటరీ విడుదలైంది. 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో తీసుకొచ్చిన ఈ డాక్యుమెంటరీ తెలుగు, తమిళ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందుకు సంబంధించిన ప్రోమోను నెట్‌ఫ్లిక్స్ పంచుకుంది. అందులో టాలీవుడ్, బాలీవుడ్, హాలీవుడ్ సినీ ప్రముఖులు రాజమౌళిపై వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్, ప్రభాస్‌లతో పాటు హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరూన్, బాలీవుడ్ ప్రముఖుడు కరణ్ జోహర్‌లు కూడా వారి అభిప్రాయాన్ని తెలియజేశారు.

## వచ్చే ఏడాదికి విడుదల

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న చిత్రం 'వీడీ 12' నుంచి పోస్టర్ వచ్చి నెలలు గడిచిపోవడంతో అప్‌డేట్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. మూవీ విడుదల తేదీని ప్రకటిస్తూ నిర్మాత ఓ పోస్టర్ షేర్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చే ఏడాది మార్చి 28న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నట్లు తెలిపారు. 7 ఏళ్లుగా గౌతమ్ తిన్ననూరితో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనపై నమ్మకంతో చెబుతున్నాను.. ఈసారి మళ్లీ రౌడీ హీరో విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్ పాత్రలో చూడబోతున్నారు. పస్తుతం దీని షూటింగ్ శ్రీలంకలో శరవేగంగా జరుగుతోంది. ఇటీవల ఈ చిత్రీకరణకు సంబంధించిన కొన్ని ఫొటోలు లీక్ కాగా.. నిర్మాణసంస్థ స్పందించింది. డియర్ రౌడీ ఫ్యాన్స్.. మీకు మంచి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు టీమ్ ఎంతో కష్టపడుతోంది. 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. లీక్ అయిన ఫొటోను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది.




## కాలం చెల్లిన కథతో ..

గతవారం 'పురుషోత్తముడు' అంటూ పలకరించిన రాజ్‌తరుణ్ ఈ శుక్రవారం 'తిరగబడరసామీ' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో రాజ్‌తరుణ్ వ్యక్తిగత జీవితం, వివాదాలు హాట్‌టాపిక్.ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బ్యాక్ టు బ్యాక్ వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందన్న ఆసక్తి కలుగుతోంది.
గిరి (రాజ్‌తరుణ్) చిన్నప్పుడే అమ్మానాన్నలకు దూరమవుతాడు. అనాథలా పెరిగి పెద్దవుతాడు. తనలా కుటుంబాలకు దూరమైన వాళ్లని వెతికిపట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించడమే పనిగా పెట్టుకుంటాడు. అలా అతని పేరు అందరికీ తెలిసిపోతుంది. ఓ టీవీ ఇంటర్వ్యూలో గిరిని చూసిన శైలజ (మాల్వి మల్హోత్రా) దగ్గరవుతుంది. ఆ తర్వాత ఇద్దరూ ప్రేమలో పడతారు. పెళ్లితో ఒక్కటవుతారు. ఇంతలో కొండారెడ్డి (మకరంద్ దేశ్‌పాండే) ముఠా శైలజ కోసం వేట మొదలుపెడుతుంది. గిరి గురించి తెలుసుకుని అతన్ని కూడా పిలిపించి శైలజని వెతికి పెట్టాలని లేదంటే ప్రాణాలతో ఉండవని బెదిరిస్తాడు. తన భార్య శైలజ రూ.2 వేల కోట్ల ఆస్తికి వారసురాలని తెలిశాక గిరి ఏం చేశాడు? ఇంతకీ శైలజకీ, కొండారెడ్డికీ సంబంధ మేమిటి? తన భార్యని కాపాడుకోవడం కోసం గిరి ఏం చేశాడు? తదితర విషయాలతో కథ సాగుతుంది. ఒకవైపు వెబ్‌సిరీస్‌లు కట్టి పడేస్తున్నాయి. మరోవైపు



లార్జర్ దేన్ లైఫ్ తరహా భారీ సినిమాలు థియేటర్లలో వారానికొకటి సందడి చేస్తున్నాయి. వీటి మధ్య పరిమిత వ్యయంతో కూడిన సినిమా చూడాలంటే అందులో ఏదో ప్రత్యేకత ఉండి తీరాల్సిందే. కథ, కథనాల్లో కొత్తదనం.. హాస్యం.. హృద్యమైన భావోద్వేగాలో ఇలా ప్రేక్షకుడిని కట్టిపడేయాల్సిన అంశం ఉండాలి. మూసధోరణిలో సాగే సినిమాలకైతే ఎప్పుడో మంగళం పాడేశాడు నవతరం ప్రేక్షకుడు. అది ప్రతిసారీ రుజువవుతున్నా ఇంకా ఆ తరహా ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. 'తిరగబడర సామీ' కూడా ఆ తాను ముక్కే. ఊహకు అందే కథ, కథనాలతో ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు ఈ సినిమా. ప్రేక్షకుడి మనసును తాకే భావోద్వేగాలు, కాసేపు కాలక్షేపాన్నిచ్చే హాస్యం కానీ మచ్చుకైనా కనిపించవు. యువ జంట నటించిన సినిమా కదా, సరదా సన్నివేశాలు, ప్రేమ నేపథ్యమేదైనా ఉంటుందేమో అని ఆశిస్తే అదీ భంగపాటే. కొండారెడ్డి ముఠా వేట, హీరో హీరోయిన్ల పరిచయ సన్నివేశాలు, ఆ తర్వాత ప్రేమ, పెళ్లి... ఇలా సాదాసీదాగా సాగుతుంది చిత్రం. విరామం ఎపిసోడ్ కూడా ప్రేక్షకుడు ఊహించిందే. విరామం తర్వాత శైలజని కొండారెడ్డి ముఠా నుంచి కాపాడుకోవడం కోసం హీరో వేసే ఎత్తుగడలు, ఆమె నేపథ్యంతో సాగే కొన్ని సన్నివేశాలు పర్వాలేదనిపించినా, ఆ తర్వాత మళ్లీ మామూలే. కొండారెడ్డి ముందుకెళ్లి హీరో ఎలా తిరగబడ్డాడనేది పతాక సన్నివేశాల్లో చూపించారు. రెండు గంటల నిడివి కూడా లేని ఈ సినిమా, కాలం చెల్లిన కథ, పాత్రలు, సన్నివేశాలతో ప్రేక్షకుల సహనానికి పరీక్షలా అనిపిస్తుంది.

# ఆరోగ్య పద్దులో అంకెల గారడీ

**అరకొర కేటాయింపులపై ఆగ్రహం**

**లోక్ సభలో గళమెత్తిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** యూపీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య పథకాల పేర్లు మారుస్తూ మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అంకెల గారడి చేస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బడ్జెట్ లో వైద్య ఆరోగ్య పద్దులపై శుక్రవారం పార్లమెంట్ లో కాంగ్రెస్ పక్షాన ఎంపీ డాక్టర్ కడియం కావ్య చర్చలో పాల్గొన్నారు. ఆయుష్మాన్ భారత్ పేరిట నెలకొల్పిన పథకం పేదల ఆయుష్షు పెరిగేందుకు ఉపకరించడం లేదన్నారు. అరకొర నిధులు వారిని ఆరోగ్యవంతులను చేసేలా లేవని కావ్య అభిప్రాయపడ్డారు. కోవిడ్ మేనేజ్మెంట్ లో అనూహ్య విజయం సాధించిందని జబ్బలు చరుచుకుంటున్న అధికార పార్టీ, సాధారణ ఆరోగ్య రంగంలో చేస్తున్నది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. పలు ప్రధాన అంశాల్లో వైద్య ఆరోగ్య సేవలను విస్తరింప చేయాలని, జరిగిన కేటాయింపులు అరకొరగా ఉన్నాయని వీటి విషయంలో వైద్య ఆరోగ్యశాఖ సరైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. క్వాంటిటీ కన్నా క్వాలిటీ ప్రధానమని ఈ విషయంలో మరింత వ్యూహాత్మకంగా చర్యలు చేపట్టాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బాలికల ప్రధాన సమస్యలపై ఉన్న చిత్తశుద్ధిని కొనియాడుతూ గతంలో తెలంగాణలో కూడా మెనుస్ట్రువల్ హైజీన్ విషయంలో తమ తండ్రి కడియం శ్రీహరి మంత్రిగా ఉన్నపుడు చేపట్టిన చర్యలను ఉదాహరించారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధుల విషయంలో కుటుంబాలు ఇల్లు గుల్ల అవుతాయని, వారి ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని క్యాన్సర్ నిర్ధారక పరీక్షలు మొదలుకొని నివారణ వరకు చేపట్టే చర్యల్లో రాయితీలు కల్పించాలని డాక్టర్ కడియం కావ్య కోరారు.

నీట్ పరీక్షపై ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని డాక్టర్ కావ్య దుయ్యబట్టారు. ఇది ఒక ప్రయోగాత్మక లీకేజీకి ఉదాహరణగా ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి లీకేజీ యోజన రూపంలో కూడా పథకాలు వస్తాయేమోనని వ్యంగంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10లక్షల వరకు కేటాయిస్తున్నదని స్పష్టం చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వరంగల్ లో అంతర్జాతీయ స్థాయిలో 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు కడియం కావ్య వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ వైద్య మిషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.323 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆరోగ్యాన్ని ప్రధాన అంశంగా పరిగణిస్తూ వ్యక్తి ఆరోగ్యమే దేశ ఆరోగ్యానికి ఉపకరిస్తుందని ఆ దిశగా నిధులు విడుదల చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు.

కాజీపేట కేంద్రంగా రైల్వే జంక్షన్ 54 రైల్వే స్టేషన్లకు న్యూక్లియస్ గా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఇక్కడి రైల్వే ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న హాస్పిటల్ ద్వారా అందుతున్న సేవలు పరిమితంగా ఉన్నాయన్నారు. ఉద్యోగుల అవసరాల రీత్యా సీజీహెచ్ఎస్, వెల్ నెస్ సెంటర్ వరంగల్ లో నెలకొల్పాలని వైద్య ఆరోగ్య మంత్రిని కోరారు. నిన్న ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రాలకు అధికారం ఇస్తూ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. వర్గీకరణకు కృషి చేసిన ప్రతి ఒక్కరు అభినందనీయులని పార్లమెంట్ లో డాక్టర్ కడియం కావ్య ప్రస్తావించారు.

# 10లోపు రుణమాఫీ నిధులు అందించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**బ్యాంక్, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పదో తేదీ లోపు మొదటి విడతలో మంజూరైన రుణమాఫీ నిధులను రైతులకు అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో బ్యాంక్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ మొదటి దశలో రుణమాఫీ పొందిన రైతులలో రెన్యూవల్ కానీ వారిని గుర్తించి వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని త్వరగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బ్యాంకుల వారీగా సమీక్ష చేస్తూ ఎస్బీఐ, యూబీఐ, ఏపీజీవీబీ లాంటి బ్యాంకులు అధిక సంఖ్యలో రుణమాఫీ ఖాతాలు కలిగి ఉన్నందున అదనపు సిబ్బందిని కేటాయించి 15వ తారీఖు లోపు మొదటి, రెండో విడతలలో మంజూరైన రైతుల ఖాతాలను రెన్యూవల్ చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు విడతల్లో కలిపి సుమారు 37,000 మంది రైతులు లబ్ధి పొందగా బ్యాంకర్స్ 8,500 మందికి మాత్రమే రెన్యూవల్ చేశారని తెలిపారు. ఇకపై రోజువారి సమీక్షలో ప్రతిరోజు నివేదిక సమర్పించాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. మహిళా శక్తి పథకం గురించి బ్యాంకర్లకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందువల్ల బ్యాంకర్లు సహకరించాలని కోరారు. పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలను లక్షాధికారులను చేసే ఉద్దేశంతో వారికి మండల సమాఖ్య, స్త్రీ నిధి మరియు బ్యాంకర్ల ద్వారా వివిధ రకాల వ్యాపారాలు చేసుకోవడానికి రుణాలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. బ్యాంకర్లు తమ పథకాల ద్వారా సబ్సిడీని కూడా అందించడానికి ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా శక్తి పథకంలో 14 రకాల కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమాలకు బ్యాంకులు తప్పకుండా రుణాలు మంజూరు చేయాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



**సోలార్ విద్యుత్ ప్రారంభం..**

ప్రభుత్వ మర్కజి ఉన్నత పాఠశాలలో హిటాచి ఎనర్జీ కంపెనీ వారు సామాజిక బాధ్యతలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్ ను శుక్రవారం హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య ప్రారంభించారు. ఇటాచి ఎనర్జీ కంపెనీవారు ఇక్కడ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలో మరో ఐదు యూనిట్లు ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్ కోరారు. హిటాచి ఎనర్జీ కంపెనీ ఎండి, సీఈవో వేణు మాట్లాడుతూ కంపెనీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామాజిక బాధ్యతగా మర్కజీ పాఠశాలలో సోలార్ ఎనర్జీ ప్లాంటును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటీ ప్రొఫెసర్లు సుబ్రమణ్యం, సైదులు, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# వంగరి కాంతమ్మకు ఘన నివాళి

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ తూర్పునియోజకవర్గం పరిధిలోని కాశిబుగ్గకు చెందిన వరంగల్ వాయిస్ జర్నలిస్ట్ వంగరి రవి తల్లి కాంతమ్మ దశదిన కార్యక్రమం శుక్రవారం తిలక్ రోడ్డులోని కేవీఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండకు చెందిన రెవెన్యూ అధికారులు కుసుమ సత్యనారాయణ, విశ్వ నారాయణ, ప్రముఖ ఆడిటర్ గోల్కొండ సుధాకర్, సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, సామల సూర్యప్రకాష్, బూర్ల నరేందర్, గోలి రవి, వెన్ను రాముతో పాటు కాంతమ్మ కుమారులు వంగరి రాజశేఖర్, లక్ష్మీపతి, రాజు, సమ్మయ్య, రవి, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో పర్వతగిరి ఎస్సై

**ట్రాప్ చేసి ఎస్సైని పట్టుకున్న ఏసీబీ అధికారులు**




**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్సై గుగులోతు వెంకన్న శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. గురువారం అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న బాదవత్ భాస్కర్ వాహనాన్ని పోలీసులు పట్టుకోగా ఆయన వాహనం వదిలి పారిపోయారు. దీంతో ఎస్సై గూగులోతు వెంకన్న తన కారు డ్రైవర్ సదానందంతో మధ్యవర్తిత్వం నిర్వహించి స్టేషన్ బెయిల్ కోసం రూ.70వేలు డిమాండ్ చేశారు. ఇందులో రూ.20 వేలను ఫోన్ పే ద్వారా తీసుకొని రూ.40వేల నగదును తీసుకుంటుండగా ఎస్సైతో పాటు డ్రైవర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసిన ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వరంగల్ కోర్టులో హాజరు పరిచారు. కాగా అన్నారం పెద్దతండా బెల్లం వ్యాపారులతో ఇటీవల ఎస్సై వెంకన్నకు తగాదా ఏర్పడిందని, ఈ విషయం జిల్లా ఏసీబీ అధికారులు దృష్టికి వెళ్లడంతో ట్రాప్ చేసి ఎస్సైని పట్టుకున్నట్లు స్థానికులు గుసగుసలాడుతున్నారు.



# కమిషనర్‌ను కలిసిన పన్నుల అధికారి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా బల్దియా పన్నుల అధికారిగా బాధ్యతలు చేపట్టిన బిర్రు శ్రీనివాస్ శుక్రవారం కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను హన్మకొండలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. పన్నుల వసూళ్లలో వేగం పెంచాలన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com